ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 06-02-2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూలధన పెట్టుబడి పథకం కోసం - రాష్ట్రాలకు - ప్రత్యేక సహాయం కింద తెలంగాణకు 176.5 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.
2. కొత్త UGC మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తిపై వ్యతిరేక ప్రభావం చూపవచ్చని - BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు.
3. పరీక్షా పే చర్చ కార్యక్రమం ఎనిమిదవ సంచిక ఈ సీజన్ లో కొత్త ప్రక్రియలో ఈనెల 10వ తేదీన జరుగుతుంది.
4. తెలంగాణలో పగటిపూట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి.

**ROADS:**

మూలధన పెట్టుబడి పథకం కోసం - రాష్ట్రాలకు - ప్రత్యేక సహాయం కింద తెలంగాణకు 176.5 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు కేంద్ర రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిం ది. ఈ పథకం కింద , నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రోత్సాహక మొత్తాన్ని స్వీకరించడానికి రాష్ట్రాలు అర్హ త కలిగి వుంటాయి . ఈ మేరకు తెలంగాణ రాష్ట్రం – సంబంధిత మంత్రిత్వ శాఖ కార్యకలాపాల ప్రక్రియను పూర్తి చేసింద ని, అందువల్ల రాష్ట్రం మొదటి విడతగా 125 కోట్ల రూపాయలు , మరొక విడతగా 51.5 కోట్ల రూపాయలు పొందేందుకు అర్హత సాధించిందని - మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ల్లో పేర్కొంది. కాగా, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ - హెచ్ఏఎం లో - రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. నిన్న

జరిగిన సమావేశంలో , HAM రోడ్లకు సంబంధించిన సవివరమైన ప్రాజెక్ట్ నివేదికలు రూపొందించేందుకు కన్సల్టెంట్లను గుర్తించాలని కూడా మంత్రి ఆదేశించారు.

PN

**KTR-UGC:**

కొత్త UGC మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తిపై వ్యతిరేక ప్రభావం చూపవచ్చని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అభిప్రాయం వ్యక్తం చే శారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడు తు తారక రామారావు ... యూజీసీ కొత్త మార్గదర్శకాలపై తన అభిప్రాయాలను పంచుకునేందుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశానని చెప్పారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన కమిటీల బాధ్యతను గవర్నర్ల నియంత్రణలో ఉంచడానికి కొత్త నిబంధనలను ప్రస్తావిస్తూ ఇవి సమాఖ్య సూత్రాలను దెబ్బతీ స్తాయన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కొత్త మార్గదర్శకాలు SC, ST, OBC విద్యార్థులకు హెచ్చుతగ్గులుగా హాని కలిగిస్తాయని, గవర్నర్ల ద్వారా విశ్వవిద్యాలయాలపై కేంద్రీకృత నియంత్రణను కలిగి ఉంటాయని రామారావు అన్నారు.

**PN**

**PARIKSHA PE CHARCHA:**

విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి ఏటా నిర్వహించే పరీక్షా పే చర్చ కార్యక్రమం ఎనిమిదవ సంచిక, ఈ సీజన్‌లో కొత్త ప్రక్రియలో ఎనిమిది భాగాలుగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనుంది. ఈ కొత్త ఫార్మాట్‌లో విభిన్న రంగాలకు చెందిన ప్రముఖులు - విద్యార్థులతో సంభాషించి వారి అనుభవాలను, జ్ఞానాన్ని పంచుకుంటారని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీతో నేరుగా మాట్లాడేందుకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతం నుం చి మొత్తం 36 మంది విద్యార్థులను ఎంపిక చే శారు. తొలి సంచికలో ప్రధానమంత్రి - విద్యార్థులతో సంభాషిస్తారని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**రేవంత్ రెడ్డి**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్ష సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి... అత్యధిక గ్రామాలను ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే నని అన్నారు. గ్రామాల్లో సీసీరోడ్లు , ఆలయాలు, నిర్మాణ అనుమతులకు నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేలు మంత్రులను కలవాల ని చెప్పారు . బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులను కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే నని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు నిబంధనలను అతిక్రమిస్తున్నారనే అంశం తో సహా బిసి కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ వంటి విషయాలపై చర్చించారు. పార్టీ నిర్ణయాలను ఎవరైనా వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవని సీనియర్ నేతలు హెచ్చరించారు. సభ్యులు పార్టీ విధానాలకు కట్టుబడి ఉండాలని, ఏవైనా సందేహాలుంటే, బహిరంగ ప్రకటనలు చేయకుండా - అంతర్గత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

(HYD -PTC)

**తారక రామారావు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మానేరు నదిపై రోడ్డు కం రైల్వే బ్రిడ్జి నిర్మించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేసినట్లు, సిరిసిల్ల శాసనసభ్యులు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు. అలాగే జాతీయ రహదారి 368 B సూర్యాపేట నుండి సిరిసిల్ల పట్టణం వరకు గల ప్రతిపాదనను వేములవాడ పట్టణం మీదుగా కోరుట్ల వరకు విస్తరించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఈ విస్తరణ వల్ల ఈ రహదారి వెంబడి ఉన్న తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు వేములవాడ , కొండగట్టు, ధర్మపురి మరింత అనుసంధానమవుతాయన్నారు.

పిటిసి, సిరిసిల్ల

**<u>సునీతా లక్ష్మారెడ్డి</u>**

సంగారెడ్డి జిల్లా లో డంపింగ్ యార్డ్ రద్దు చేసి, పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాలని బీఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే వాకాటి సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా లోని గుమ్మడిదల మండలం, ప్యారా నగర్ - నల్లవల్లి వద్ద జిహెచ్ఎంసి 150 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తున్నారని , డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుందని, వ్యవసాయ భూములు సాగుకు పనికి రాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పిటిసి, సంగారెడ్డి

**<u>WEATHER:</u>**

తెలంగాణలో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీల కంటే ఎక్కువగా ఉంది . మంచిర్యాల జిల్లా భీమారంలో అత్యధికంగా 37.6 డిగ్రీల ఉష్ణోగ్రత, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత , రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 13 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ శాఖ తెలియజేసింది.

**PN**

**<u>MET:</u>**

ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సద్గురు జగ్గీ వాసుదేవ్ ఈరోజు హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనతో సమావేశమయ్యారు. ఫౌండేషన్ ఆధ్యాత్మిక కార్యకలాపాలను వాసుదేవ్ ముఖ్యమంత్రికి వివరించారు.

**X**

**<u>నిర్మల్ జిల్లా</u>**

నిర్మల్ జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే అల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత సమస్య తగ్గుతుంద ని చెప్పా రు. విద్యాశాఖ , ఏఎన్ఎం, అంగన్వాడి లు సమన్వయంగా పనిచేసి ప్రతి ఒక్కరికి మాత్రలను అందివ్వాలని కోరారు.

పిటిసి, నిర్మల్

**<u>కేంద్ర ప్రభుత్వం కొత్త యాప్</u>**

సాగు భూముల్లో వేస్తున్న పంటల డిజిటల్ సర్వేకు కేంద్ర ప్రభుత్వం కొత్త యాప్ తీసుకువచ్చినట్లు ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మొదటి విడతలు వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్ పరిధిలో 2 వేల ఎకరాలు పైగా ఉన్న గ్రామాన్ని ఎంపిక చేసి సర్వే చేయాలన్నారు. జిల్లాలో 15 మండలాల్లో 3.87 లక్షల ఎకరాల వ్యవసాయ సాగు భూమి సర్వే చేయాల్సి ఉంటుందన్నారు.

(PTC, ఆసిఫాబాద్)

**<u>నల్లగొండ జిల్లా ఎస్పీ</u>**

క్రీడలతో శారీరక , మానసిక వికాసంతో పాటు యువతలో స్నేహ భావం పెరుగుతుందనీ నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఎస్పీ ప్రారంభించి క్రీడా కారులకు అభినందనలు తెలిపారు.

పిటిసి, నల్గొండ